# అంతామో సమయం బీ జగమం
# తామో సమయం

అంతారామమయం బీ జగమంతా రామమయం, అండాండంబులు। పిండాండంబులు। బ్రిహ్మాండంబులు। బ్రహ్మలు మొదలుగ అంతారామమయం బీ జగమంతారామమయం। నదులు వనంబులు నానా మ్రాృగములు। చెట్టులు పుట్టలు అని అందరిముందు నడుస్తున్న బైరాగిపాడుతున్నాడు టింగు బుర్రి మీటుతున్నాడు టింగు బుర్ర చిన్నది తెలిగ్గావున్నది కనక చేయిపైకి యెత్తిగూడా మీటచ్చు యడమ చేయిగూడా ఆకాశంలోకి పోనిచ్చి ఆడిస్తూ భగవంతుని కొనియాడుతున్నాడు బైరాగి అనుయాయుల్లో అయన యీడు వాళ్ళూకొ, ఆయన కన్న చిన్న వాళ్లూవున్నారు. అందరిలోకి చిన్న బైరాగి పాతికేళ్ళ వాడే గడ్డం మీసం శిఖా నల్లగా తుమ్మెద రెక్కల్లా నిగనిగలాడుతున్నాయి, పేనుకుపోలేదు ఉంగరాలు తిరిగిబైరాగికి అందమిచ్చాయి కాషాయు రంగు అంగరఖాలూ కొంతమంది బొటాచెప్పులూ మరికొందరు పాంకోళ్లు ధరించారు. చెప్పులు పాతవై అరిగినా తెగినా అరిటినారతో కట్టి ధరించేందుకు వీలుగా చేసుకున్నారు అంగరఖాలు గాలికి కదలాడుతున్నాయి రుద్రాక్షలతావళాలూ, చేతులకీ, శిగకీ. చిన్నబైరాగి అందరికన్నా చివరున్నాడు. చిన్నటింగు బుర్రమిటుతూ పాడుతున్న పాట వేరుగావున్నది. అంతామోనమయం బీ జగమంతామో సమయం అండాండంబులు, పిండాండంబులు, బ్రిహ్మాండంబులు బ్రహ్మలు మొదలుగ అంతామోనమయం బీ జగమంతామో సమయం అనిపాడుతూ నవ్వుతూ గెంతుతూ అనుసరిస్తున్నాడు

వాడి ముందున్న బైరాగికి పాట వినబడింది.

అదేం పాటరా బైరాగీ- తప్పులెంచవేసుకో, దైవాన్ని అవహసిస్తున్నావా? కళ్ళుపోతాయి అన్నాడు.

నేపాడేది నిజమే బైరాగీ! మీపాటవల్ల రాముడున్నాడని ఋజువైతే నా పాటవల్ల మోసమున్నదని ఋజువౌతుంది. అన్నాడు నవ్వుతూ.

యెలా ఋజువుచేస్తా.

చీమ బ్రహ్మను వరమడిగింది. తాతా! నేనుకుట్టగానే చావాలి. బ్రహ్మ యిచ్చాను, అన్నాడు మోసం తెలియని చీమ పోయి విర్రవీగికుట్టింది. మంటపెట్టిన మనిషి వెంటనే దాన్ని నలిపిచంపేశాడు.

ఒప్పుకుంటాలేగానీ. చిన్నగాపాడుకో, అని వీపుతట్టి సాగిపోయాడు.

ఒకపాతికేళ్ళమ్మాయి. కాషాయగౌను పాదాలవరకు వున్నదివేసుకుని నడిచివస్తూ వీరిని చూసింది. ముఖమింత చేసుకుని, వెన్నుమీద ఆడుతున్నజుట్టును నడినెత్తిన ముడి లాగా వేసివచ్చి యీబైరాగులతో కలిసినడకసాగించింది కుర్ర బైరాగిపాటవిని దటీజ్‌ట్రు. అనుకుని తానూ అదేపాడుతూ అనుసరించింది.

అంతామోసమయం బీ జగమంతామోసమయం. రుద్రాక్షలూ లేవు. టింగుబుర్రలేదు. చేతులుకలిపితాళంవేస్తూ పాడుతున్నది.

కొత్తగొంతువిని చివరివరసలోవున్న బైరాగులు వెనుక్కి చూశారు,

అరే! ఆడబైరాగి చేరిందే. ఇంకేం వైరాగ్యం! స్త్రీలతో గెలవలేక, వేగలేకనేగా యీబృందంలో చేరింది అనుకున్నారు, లీడరువినేట్టులేదు. తన్మయత్వంతో పాడుతున్నాడు అంతా రామమయం.

యెక్కడైనా మజిలీ చేసినప్పుడు చెప్పాలి

మనముఠాలో ఆడబైరాగి జాయినైందిగురూ! దీన్ని శీఘ్రం పంపేస్తే మంచిది!లేకపోతే వంచించి సంసారకూపం లోకి లాగుతుంది. శ్లేష్మంలోవడ్డ యీగలాగా అక్కడే తన్ను కోవాలి. తనమేప్పుకోసం యేమైనా చేయమంటుంది. కాళ్లు సాగిపోతూనేవున్నాయి. ఆ మఃరా మజిలీ చేసేలోపల మరో యిద్దరు స్త్రీ బైరాగులు వారితోకలిసి నడవసాగారు. చిన్న బైరాగిపాటీ వారికీనచ్చింది అంతామో సమయం బీజగమంతా మోసమయం,

యెలాగైతేనేం. వారందరికీ గురువైన లీడరు అలిసి పోయాడు, జనపదం కంటబడింది. మజిలీచేశాడు, అదికు గ్రామం నీడనిస్తున్నవో పెద్ద మర్రిచెట్టుకిందకూచున్నారు. కూశోలేనివారు నేలమీద వాలారు,

బైరాగులకి నిలకడవుండదుగానీ, చిట్కా వైద్యం వచ్చి వుంటుంది. బంధం వుండదుగానీ. సాటిమానవులంటే ప్రేమలేని వారుకాదు, వీరిని చూసినగ్రామీణులువచ్చి దణ్ణం పెట్టారు

స్వామీ! బడలిపోయారు, పొద్దునడినెత్తికెక్కింది, కానా లాడాలి రండి మాకుచేతనైంది పెడతాము

నీళ్లేవీ? అన్నాడు లీడరు

అడ నీటిమడుగున్నది మంచినీరే సూపుతాము రండి అని పిలిచారు

వారివెంట కొద్దిదూరం నడిచారు బైరాగులు

కుండలతో నీరు ముంచి తెచ్చి యెదురుగా వుంచారు గ్రామీణులు అప్పుడు ఆడబైరాగుల్ని చూశాడు లీడరు.

వీళ్లెప్పుడు చేరారు మనముఠాలో? అని శిష్యులవంక చూశాడు,

చేరినప్పుడే చెపుదామంటేగురూ మీరు వినిపించుకునేట్టు లేరు మళ్లీవాళ్లే దోవలో కలిశారు పొమ్మంటేపోలేదు ప్రమాదం అని గూడా చెప్పాము వేళకియే మీఅమరవు ఖిరుచూస్తే నాజాగ్గా కనపడుతున్నారు అని సామోపాయం వుపయోగిస్తే వారూ వినలేదు మీతోకలిసినడవటమే ఆనందమిస్తున్నది అని పోలేదు మీరే పంపుతారని వూరుకున్నాము అన్నాడు అనుయాయి, వారి పరిస్థితియేమిటో తెలుసుకుని పంపేద్దాము అన్నాడు లీడరు గ్రామీణుల వంకచూచాడు గ్రామీణస్త్రీలు ఆడబైరాగున్ని రమ్మని బురుగావున్న చెట్లుమధ్య వున్నమురో నీటి మడుగుచూపారు

రాత్రికొంతపొద్దుపోయింది చల్లబడింది వెన్నెలపిండారబోసినట్లున్నది లీడరుకూచుని వున్నాడు

మ్యాండ మాసేజ్ కామిక లతికించి, ఫ్రాక్చరు, నయం చేయ
గలమ్యాధుః ఖము దూరము చేయుటా, కుటుంబ కలహం తీర్చ
వేయుటా, గూడా ఆనందమిస్తుంది చరిత్రలో బైరాగుల కథలు
న్నాయి. సారంగధరుడనేవాడు రాజకుమారుడు పాటు వేసానికి
గురి అయి నిందపడి శిక్షకు గురి అయినాడు శిక్ష ఏమనగా
శ్మశానంలో పడుకోబెట్టి కాళ్లూచేతులూ నరికేసి అక్కడే వదిలేసి
వెళ్ళిపోతారు తలారులు. అదిరాజాజ్ఞ. అది తీర్పు సమయానికి
మేమటుగా వెళ్తూ సారంగధరునికాపాడాము అతని కథవిన్నాము

ఇందె ముందు నీవైరాగ్యానికి కారణం విందాము ప్రథమాః
అన్నాడు బైరాగులంటే సోమరిపోతులని, బొదరబందీలేని వ్యర్థ
జీవితం గడపటానికి బైరాగుల్లో కలుస్తారని ప్రజలలో అభిప్రా
యున్నది అది నిజంకాదు జంద్యాటం వదిలించుకుని, అహం
కారమమకారాలు చంపుకుని, మానవసేవ మాధవసేవే అని
నమ్మి తిరుగుతూ వుంటాము శ్రమిస్తాము గూడాను మాలో కొంద
రికి సులకతో డిజైన్ వచ్చేలా మంచమల్లటం చేతా, నైలాన్
నవారు, సాదా నవారుతో మంచాలు అల్లుతాము, డిజైన్ వచ్చేట్టు
నైలాన్తో కుర్చీలు అల్లుతాము రిపేర్లుచేస్తాము అన్నిటికన్నా
ఆనందమిచ్చేది వైద్యం దాని పేరు బైరాగి చిట్కా మూలికా వైద్య
సవితి తల్లితనను చెరిచాడని ఫిర్యాదు చేసి బుజువు చేసింది,

రాజుకి పాలికి నిజం తెలిసి వుంటుంది. కొడుకొకనం
ఏమేడుస్తాడు తీసితుపోండి అని తలారులతో చెపితే వాళ్ళువదిలేసి
వెళ్ళిపోయారు. సారంగధరునికి చెప్పాను. సేవనిరోషివని ఆ
పాటికి తెలిపుతటురిటి. సవితి తల్లి పన్నాగమని దాసీలు చెప్పి
వుంటారు. కాని సారంగధరుడు వినలేదు.

అదేంరాజు! అదేంతండ్రి అడివిమనిషివేసిన నిందనమ్మకాడా? నిజాలు తేలకముందే యిదేంశిక్ష నేనువోను అనిమాతో వచ్చేశాడు మానవసేవచెశాడు అది ఓనాటి కథ నిందలూ నిష్ఠూరాలూ వుండవుగానీ శ్రమించాల్సిందే. ఒకచోట అంటిపెట్టుకుని వుంటే మమకారం పెరుగుతుంది. నేర్చుకుంటామంటే వైద్యం నేర్పులేను.

నేర్చుకుంటాముగురూఅన్నారు స్త్రీబైరాగులు

మెడికర్ ఎంట్రెన్సు పరీక్ష వుండదుగానీ మూలికావైద్యం పసరువైద్య, మాసేజ్ శ్రమతో కూడినవే కొన్ని యేరితెచ్చి సిద్ధంగా వుంచాము ఇంకా వెతికితేవాలి ఔషధులు గుర్తించటం నేర్పుతాను యెండిన కొమ్మలు, దుంపలు, పచ్చిఆకులు, పుల్లలు, పూవులు సేకరించి, సంచీలో వేసి తెచ్చుకుంటూ తిరగాలి. మంత్రతంత్రాలుండవు. కానీ ప్రధమా! అని ప్రోత్సహించాడు.

పవిత్రమా లేచిదణ్ణం పెట్టి గానం చేస్తూ మధ్య మధ్య వచనం చదువుతూ చెప్పుకెళ్లింది.

కలదొకనార, మరునికటారీ, కులకులమిటారి, కాని మధ్యతరగతి నారీ బుద్ధిగచదివీ, భూమినితాగాని చావగచుట్టగదలచే కాలానికి పరుగెత్తింది గుణమున్నది. వారిగూడా పరుగెత్తింది వయసూ అందమూ పెళ్లికిసిద్ధం కమ్మని ఆపినై. తండ్రివరుని కోసం వెతుకుతుండగా, వెదకబోయినతీగకాలికి చుట్టుకొన్నట్టు వ్యమైన సంబంధం యింటికాడికొచ్చింది.

పెళ్ళిచూపులైనై. పిల్లనచ్చింది అగ్గంపెట్టమన్నారు. కట్నం, కానుకలు, లాంఛనాలూ అక్కర్లేదనేప్పటికి తేనెనాకి నట్టయింది. కాని పెళ్లి వైభవంగా చేయాలన్నాడు వరునివేపు వారు ఆఒక్కషరతుతో నేకూతురు, విదేశం వెళ్లటమేగాక అక్కడ దివ్యమైనజాబ్ చేయబోతున్నదని మాతండ్రియెగిరి గంతేశాడు గురూ. కాని వైభవంగా జరిగిన పెళ్లిలోనే పెళ్లివారు చాలా తప్పులెన్నారు గురూ కాని నా జనకుడు తనకూతురు ఫోరెన్‌లో కాపరం వెలిగించబోతున్నదని పగటికలగంటూ గమ్ముమండి పోయాడుగురూ పగటి కలఅని యెందుకుపోల్చాన టే విదేశానికి చేరే అఫిషల్‌పేపర్సన్నీ మగపెళ్లివారే సిద్ధంచేశామన్నారు కూతురు రెక్కలొచ్చిగాలిలో యెగురుతున్నట్లెతోచింది నాతండ్రికి. నాసర్టిఫికెట్లు వంటి మీదపెట్టిన, సరుకుల, పట్టుచీరలు నాకు ప్రెజెంటుగా వచ్చిన నగదు అన్నీ యిచ్చి సాగనంపారు. వరుడేమో రసాయనశాస్త్రంలో డిట్టఅయి దుమారంలేపి పూలదండలు సత్కారాలూ పొందినవాడు వయసూ తక్కువే అందమేమో యెక్కువే.

కథ చిన్నది చేస్తాగురూ అంపకాలనాడు. వేడుకకు యేడిచారునావారు కానిగురూ। నేను తిరిగిరాగానే నారిక్త హస్తాలు చూసి నిజంగా యేడిచారు నావారు విదేశంలో అత్తవారి అసలు రంగులు బైటబడినై వలసవచ్చినట్టు సర్టిఫికేట్‌లేదుటనాకు. అందుకని జాబ్‌లేదు. నాడిగ్రీసర్టిఫికెట్టూకనపడలేదు. యేదో ఆఫీసులోచూపాలని అడిగారుయిచ్చారు. ఇంటిపని వండపని, బజారుపనికాక, మార్కెట్లో రోజుకూలీగాకుదిర్చారు. కంప్యూటర్ సైన్సురాదు. నేర్చుకోలేదు. నైట్‌క్లాస్‌కి అటెండ్‌కమ్మన్నారు.

నిద్రలేదు, విశ్రాంతిలేదు వంటరాదు. అంతపని అలవాటులేక. యేపనీ చేయలేక యంత్రంలాగా పనిచేస్తూ రోజులు నెట్టి జబ్బు పడిపోయినాను మీవాళ్లే ఖర్చులు పెట్టుకుని వచ్చి తీసి కెళ్ళి నయంచేసి పంపాలి. అని అత్తగారు నిజస్వరూపం చూపిం చింది. కాని మావాళ్లు రాలేరు. అంతడబ్బులేదు నావి కాసిన నగలు చిన్న చిన్నవి అమ్మి తెలిసినవారు ప్రవేశం వస్తుంటే, దీన్ని వాళ్ళవాళ్ళ కప్పగించు రోగిష్ఠిపిల్లని మోసంచేసి అంటా గట్టారు యేపనీ చేయలేదు ఫిట్సుగూడా వున్నట్టున్నాయి మెంటల్ డిసీజ్ గూడా యెటాక్ అయినట్టున్నది. అస్తమానం యేడుస్తుంది పడిపోతుంది. ఇక్కడివన్నీ కుదర్వాలంటే చాలా అవుతుంది వాళ్ళవాళ్లే చూసుకోవాలి అందుకే ఒకరోజు పెళ్లి కానిచ్చి తరిమేశారు పిల్లని మా అబ్బాయికి రిచ్‌లేడీ ఫ్రెండున్ న్నారు. గతిలేక చేసుకున్న మా కట్నంలాగలేదు మేము. కేసు పెడ్తాము అని కథలల్లి నమ్మించి తరిమేశారు. గురూ, అన్నీ కోల్పోయి కట్టెలాగా మిగిలాను జాబ్ దొరకలేదు. నావాళ్లకూ భారమైనాను. ముష్టి, యెత్తటంరాదు వంచించటంరాదు సిం పతీలేదు. గౌరవమూ కోల్పోయినాను. యేమిచేయాలా అని చూస్తుండగా, మీముఠా కంటబడింది, ప్రాణంలేచివచ్చింది. వైరాగ్యం ఆవరించింది. ఇల్లువదిలివచ్చి మీముఠాలో కలిసి నడిచాను గురూ. శ్రమిస్తాను. స్త్రీమూర్తినిగాను యేవగించుకోకండా మానవసేవచేస్తాను అని కళ్లుతుడుచుకున్నది చతికిలబడింది.

నీకథపేరు అజ్ఞానం ప్రథమా వాక్యం తెలియకపోవటం యూంటీకా జవాబ్ పెదర్ కుదీనా చాహియే. అని సానుభూతి వెల్లడించాడు లీడరు.

గ్రామీణుల యీతిబాధలు యిబ్బందులు రోగాలు స్టడీ చేశాడు లీడరు పెట్టిందితింటూ తన అనుచరులసాయంతో అవన్నీ తొలగిస్తూ చుట్టు గుడిశలస్థానంలో పూరిళ్లు పక్కా గృహాలు అలవతయారైంది నడిచేందుకనువుగా రాస్తావేశారు మంచినీళ్ల స్థావరాలనించి గొట్టాలు వేసి నీటి సరఫరా తెప్పించారు రెండు బండ్లమీదపీపాలుంచిబిగించి మంచినీరు అందిచారు గొడ్లపాకలు వాటి శుభ్రత నేర్పారు లీడరు పట్నానికి వెళ్లి కార్పొరేషను చుట్టూతిరిగి ఆశ్రయించి, సేద్యం చేసి బోర్‌వెల్‌కి పర్మిషన్ తెచ్చాడు, అగ్రోఆఫీసు చుట్టూ తిరిగి, పూలవిత్తనాలు. కూరల విత్తనాలు, నారుతెచ్చి నేలసాగుచేసి వాడుకోటం చూపాడు కోళ్లు గేదెలు. అంచెల పద్ధతిమీద తీర్చే పదుపాయం చేసి కొనిపించాడు పాలూ కోడిగుడ్లూ అమ్ముకోవచ్చు చిన్నవ్యాధులు నయంచేసుకోటంనేర్పాడు శస్త్రచికిత్స అవసరంలేకుండా చిట్కాథెరపీ, మాసేజ్ థెరపీతో బెణుకులు వాపులు, నయంజేశాడు. విషాక్తమైన చోట మూలికలు వాడి ఆకులువాడినయం చేశాడు విష్ణుక్రాంత, ఆకుచేండాకు, బలురక్కసి, కంచెగుబ్బలు రుద్రజడాకు, వాముచెట్టు ఆకులు వాడుకోటం నేర్పాడు. వ్రణాలు, పసుపుకొమ్ము అరగదీసిన చిక్కనిగంధం, యెర్రమట్టి, వెన్న, నవనీతం నీరుసున్నం వాడి కుదిర్చాడు.

ఇవన్నీ చేస్తూ సమయం చిక్కినప్పుడలా ద్వితీయ బైరాగిని, కదిలించి ప్రోత్సహించి ఆమెస్టోరీ విన్నాడు. ద్వితీయాకి బాగాహాస్యమరున్నద, యేడవకుండా, కళ్లుపత్తుకోకుండా, తనకంటె పెద్దవాళ్లు, స్వార్థం లోభగుణం యెలాబైటపెట్టి తనను మోసగించియెలాదోచేశారో చెప్తుంటే, బైరాగులు

బాగా ఆనందించారు. చిన్న బైరాగి కథకనుగుణంగా అభినయం గూడా పట్టితే, నృత్యం చేస్తే బాగానవ్వారంతా,

గ్రామాన్ని వుద్ధరించటమైంది, గ్రామపెద్దను యెన్నుకున్నారు. తగాయిదాలు గ్రామా పెద్దే తీరుస్తాడు. కోర్టుకు పోనీయడు.

మనుకారాన్ని అరికట్టాలని లీడరు బైరాగి యితర గ్రామాల వెంటతిరుగుతూ వచ్చి చూసిపోతాడు. లీడరుకి అనుయాయులూ పెరిగారు,

ఆనాడు చిన్న సైజు అడివిలో చెట్లకింద మజిలీచేశారు. లీడరు ఒక తిన్నె మీదున్నాడు.

నీవు చెప్పిన కథపేరు ఫూడలిజం ద్వితీయా! మనము ధరించే బురఖాలు చూసినవ్వతారు కాని, కొందరు తాము ధరించిన బురఖాకింద తాము చేసే పనులు నేర్పుగా కనపడకుండా చేస్తారు, మతమూ, వంశాచారమూ, ప్రతిష్ఠా, కులము గౌరవము అనే బురఖాలు పట్టు బురఖాలలాగా విలువైనవిగా గనబడతాయి, వాటిని ధరించి, నిరపరాధులను నిరాధారులను నిరాధారులను క్రిసిస్‌యిరుక్కున వారినీ వంచించి వోడిపోతూ గూడా అధర్మాన్ని గుర్తించరు. అట్టి వారిని వనిలో యిరికించి ఔదార్యం వెళ్లడిస్తారు. దానికి గౌరవమిచ్చేపేరు ఫ్యూడలిజం. తనవారికన్ని చేస్తూ నీకుయెగనామం పెడుతూ పట్టుకున్నవాడి మోసాన్ని నీవు యెంజాప్‌చేశావు. అదీ నీగొప్ప

చిన్న బైరాగి ట్విస్టుడాన్స్ చేసిచూపుతుంటే మరో బైరాగి గ్రామీణుడు తనకు కానుకగా యిచ్చిన ఢోలక్ వాయించాడు.

మరొకడు టింగుబుర్రమీటాడు ఇంకోడుగజ్జెలు గుత్తగా గుచ్చిన తీగచట్రం లయబద్ధంగా ఆడించాడు.

ద్వితీయా కథనంలో నవరసాలూ తగినపాళ్లలోవున్నాయి స్వార్థమనేది యెంతపతనం తెచ్చిపెడుతుందో చెప్తుంటే లీడరు జాలిగా చూశాడు.

టక్కరితనం నేర్పూ కలిపి తన అభీష్టం నెరవేర్చుతున్నాడంటే మొదట్టి గట్టివధకం వేశాడన్నమాట అందరికీ అన్నీ చేశాక అప్పుడు విడిగా వుందాము అంటే హిట్లరైట్ గెలుపుతర్వాతే సంధివచనాలు అనే వాడట హిట్లర్ గెలుపు తర్వాత చెప్పే విషరతులే సంధివచనాలు కాదు. ఆత్మీయుల కన్నీ చేసిపెడితే మనల్ని దైవంగా భావిస్తారు అన్నాడంటే ఎక్స్ప్లాయిట్ చేయటం తెలుసన్నమాట అదంతా స్పష్టంగా అర్థంకాగానే నీకువైరాగ్యం కలిగింది అన్నాడు.

అందుకేగురూ మీదుస్తులూ మీతిప్పటే నచ్చివచ్చేశాను. అన్నది ద్వితీయా.

అలా మరికొందరి వైరాగ్యకారణాలు తెలుసుకున్నాడు లీడరు. వృథలుమరుగునపడాలని శ్రమదానం చేయించాడు. బాగా శ్రమించి అదమరిచి నిద్రపోయి సేదదీరేవారు.

ఆనాడంతా అదమరిచి నిద్రిస్తున్నారు. చిన్నబైరాగి లీడరూ మేల్కొని మాటల్లోకిదిగారు.

నీవంగతేమిటి! నీకింకా చాలావయసున్నదే అనుభవించాల్సిందీవున్నది. వైరాగ్యమెందుకు? నేనుతోడుగావచి నిన్ను

మామూలు మనిషిగా చేయగలను సత్రాభోజనం మఠానిద్రా నీకు పడటంలేదు చిక్కిపోతున్నావు, అని నవ్వాడు లీడరు.

మోసాలకి తట్టుకునేందుకు కొంతశక్తికావాలి గురూ నా కట్టిశక్తిలేదు, కష్టపడి చదువుకుంటూ, శ్రద్ధా సక్తులుగలిగి ఫైనల్సు కొచ్చాను పెద్దచదువు చదవాలనీ, పెద్ద ఉద్యోగం చెయాలనీ ఆశయం కానీ పేపర్లు పరీక్షలు ముగియగానే తారుమారైనై, ఆన్సర్ పేపర్లురెండు ఒకెనంబర్ ఒకేదస్తూరీ. కెలికితే పేర్లూ ఒకటే, యెంతో ఆశ్చర్యం తప్పిన వాడినంబర్ పేరూ నాదీ అన్నారు, అప్పుడు జరిగినట్టు చెప్తూకళ్లు పెద్దవి చేశాడు.

అందులో జరిగిన మోసాన్ని బైటికి తీయచ్చే ట్రై చేయలేదూ? పెద్దవాళ్లులేరూ?

ఉన్నారుగురూ! వాళ్లుగూడా చేతులు కలిపారేమో మళ్లా పరీక్షకుకూచుంటే, రెండు పేపర్లులీకైనై పరీక్షలు వాయియవేశారు, మూడోసారి డిటెక్షన్‌పద్ధతి తీసేయాలని అల్లరి జరిగింది. చిలికి చిలికి గాలివానై, పోలీసులు కలగజేసుకోవాల్సివచ్చింది. కాల్పులు జరిగినై, ఆకాల్పుల్లోగుండుచేతికి వడిపోయినా, కళ్లుతెరిచేప్పటికి హాస్పటల్లోవున్నా. ఆపరేషన్ జరిగింది. గుండు తీసేశారు. టెంపరేచర్ తాకింది. పరీక్షలకి అంటెండయ్యే స్థితిలో లేను. లేచేనాటికి పరీక్షలు ముగిశాయి అన్నారు అప్పుడే విరక్తి మొదలైంది. అన్నీ అడియాసలేమో అనిపించింది. తండ్రిమతిచెడి యెటోపోయాడు కానరాలేదు. తల్లిపేపువారు యిండ్లోచేరిమేస్తూ యీసడించేవారు. పనికిరాని వాడిననితలచి మేనమామ రైల్వేయిలాకాలో యిరికించాడు

యేకాకిలాగానే వుండిపోదామనుకున్నాను గురూ. కానిమాఅమ్మ తన పెద్దక్కమనమరాల్ని పెళ్లాడమని వత్తిడి తెచ్చింది, మాతృదేవోభవ అని తల ఒగ్గాను. కాని ఆమనమరాలికి నేను నచ్చలేదు. పెళ్లేయిష్టంలేదుట దానికోరికలు గొంతెమ్మకోరికలు పుట్టుకతోనే నటనవచ్చు అనుకుంటుంది నాట్యంనేర్చింది. హైస్కూల్ పూర్తికాకముందే, నాట్యరాణి అనిబిరుదు తెచ్చుకున్నది ఆటల్లోఫస్ట్ ఛాంపియన్ అని ప్రైజుతెచ్చుకున్నది. ఆరోగ్యమూ అందమూకలిసి దానిమెదడును తినేశాయి యెవర్నీ సంప్రదించకుండా యాక్ట్రెస్ అనిపించుకునిస్టార్ కావాలని పారిపోయింది. మూడేళ్లుగడిచినై. ఒక రెస్టారెంటులో కంటబడింది రమ్మన్నాను,

రాను నీజీతంచాలదు మధ్యతరగతిలై ఫేగా నీవాళ్లూ నావాళ్లూ వస్తూపోతూ, నిన్ను క్షమించాము అంటారు నేనుభరించలేను మవ్వూ క్షమిస్తానురా అంటున్నావు నువ్వేమీ చేయలేవు దద్దమ్మవు నేను కాబారేనృత్యం నేరుస్తున్నాను రాబడి వేలల్లోవుంటుంది: అని చివ్వునలేచి పోయింది.

రెండు సంవత్సరాలు గడిచినై. దాని ముఖచిత్రం దినపత్రికలోచూసి, అరెస్టయిందని తెలిసి, హాస్పత్రల్లోవున్నదనిచదివి, యెంతైనా భార్యగదా అని పెళ్లాను అదేదోజీవిత భీమా కంపెనీకి చేందిన మర్డర్ కేసు దానిలో కెలాయిరుక్కునదో. వండర్. టార్చర్ చేసి నాయేమీబైటపడలేదు రూపురేఖలు కోల్పోయింది. ప్రాణమున్నది, తెలివిరాగానే నన్ను చూసిగుర్తు పట్టింది. దానివాగుడు వింటుంటే అది మెంటల్ రెక్ అని తెలిసింది. చేసేదేమీ లేదని వచ్చేశాను మరోనెలకి మాఅక్క

వద్దనించి బాంబులాటి ఉత్తరమొచ్చింది, అదెక్కడో తిరువనంతపురంలోవున్నది. బావగారికి కుడ ప్రైవేట్ కంపెనీలో జాబ్ మిస్టరీ విడదీసినట్టున్నదా ఉత్తరం.

రామక్కా! నీభార్య చిన్నప్పటినించే వెకిలిపిల్ల. మకురుతనం మతిలేనిమాటలు కొనిచురుకైనది. వరాయిగా యిస్తే మొగుడొదిలేస్తాడని పెద్దమ్మకూతురు సరోజినక్క, మన అమ్మ మెడలువంచి రామకును నీకంటగట్టింది నీచాటున దాని స్వభావం దాచచ్చని తలచింది. అమ్మ మొదటినించీ తనవారి పక్షమే నాన్న బైరాగులల్లో కలిసిపోవటానికి అమ్మవేపువారే కారణం వాళ్లతో గెలవలేకపోయాడు అక్కసుంది.

ఆలేఖ చదివేప్పటికి బ్రెయిన్ ఆలోచించటం మానేసింది షాక్‌తాకింది నాభార్యా బ్యాంక్‌దోపిడీలో నూ స్కామ్ లో నూ గూడా యిరుక్కున్నది (వాసింది అక్క నోటీస్‌యిచ్చి ఉద్యోగానికి రాజీనామాయిచ్చాను బైరాగుల్లో కలిసిన తండ్రిని గుర్తించి, తెచ్చి నాదగ్గర పెట్టుకోవాలని ఆరాటం కలిగింది బైరాగులముఠాలతో తిరుగుతూ వెతికాను కాని తండ్రికానరాలేదు చాలామంది వైరాగ్యం మోసమే గురూ. యెక్కడో ఫామిలీదాచి వారికి తమ సంపాదన అందచేస్తూ వుంటారు వేరే వ్యాపకాలుంటాయి శరీక్ అవుతూవుంటారు గూరూ ఆరవ శతాబ్దంలోగాబోలు మతగురువు పెళ్లాడరాదని రూలువుండేదట. కాని యెక్కడో స్త్రీని దాచేవాడట క్రమంగా నేరాలు బైటపడసాగినై మతగురువులకి చెడ్డపేరొచ్చి మతాలకీ చర్చిలకీ అప్రతిష్ఠచుట్టుకుంటుందనే మంచి ఆలోచనతో మతగురువులు పెళ్లాడచ్చు అని రూల్ వచ్చిందిట నాతల్లిగూడా అంతా తెలిసే

నన్ను మోసగించింది నాతమ్ముడూ మోసపోయాడు తల్లి నిశ్చయించిన పిల్లనుపెళ్లాడాడు కాని శోభనం నాడు పెళ్లి కూతురు మారిందని, మరొకమ్మాయికి తాళికట్టించారనీ. తన తల్లికి చాలా అందిందనీ తెలిసి వికలమైనాడు.

మీతో కలిశాకగురూ మీసాంగత్యంవల్ల అంతా దైవలీలగా తొచింది. కాని నాప్పి అలాగె వున్నాడి. అందుకని మీపాటకి పారడీపాడతాను అన్నీ మరిచిపో వాలనే శ్రమిస్తాను. ఇంత తక్కువటైమ్‌లో యింత అనుభవం.

లీడరు చిన్నబైరాగి వీపుతట్టి నవ్వాడు.

నీవైరాగ్యానికి దారి తీసిన పరిస్థితులు ఇంటిరెస్టింగ్‌గా వున్నాయి, అన్నాడు.

ఆ బైరాగులముఠా అలా విడిపోకుండా తిరుగతూ మరి కొన్ని కుగ్రామాలని అప్‌లిఫ్ట్‌చేశాయి లీడరు తన అనుయా యులను చూసుకుంటే, ఫిమేల్ బైరాగులూ, మేల్ బైరాగులు బరాబర్ అయారు. నవ్వుకున్నాడు వీరిలే చేయాలీః అని ఆలో చించాడు. త్రిఆలోచనలతో మెదడు నేడెకుతున్నది.

ఆరాటి రాత్రి గురువు బైరాగి ఓచెట్టుకింద ఈతాకుల చాప మీద పడుకుని వున్నాడు ఆకాశం నీలంగావుండి నక్షత్రాలు మిలమిల మెరుస్తూ ఆనందమిస్తున్నాయి, నిద్రరాలేదు. ఈ మధ్య గ్రామీణులు పెట్టేతిండి యెక్కువై అరగక పీడకలలు వస్తున్నాయి. శ్రమతగ్గింది. తిండితగ్గించాలి. ఈ ప్రపంచలో యింత వంచనా మోసమున్నా ఆకర్షణకులోనౌతారు. తిండి బాగా ఆకర్షిస్తుంది.

కొద్దిదూరంలో యిద్దరు ఫిమేల్ బైరాగులు కటికనేలమీద పడుకుని వున్నారు గుట్టుఅమూటలేదిఖ్లు ఒక బైరాగి రెండో బైరాగివోదారుస్తున్నది.

వూరుకో వూరుకో వయసొచ్చి నీచేతపొరపాటు చేయించింది. నీకళ్లను నువ్వు నమ్మావు నీచెవులు విని నీకుచెప్పాయి అలాచేశావు, అదంతా మోసమని అంతరాత్మ చెప్తుంటే వినలేకపోయావు అయిదుగొఱ్ఱెలు పులిని చంపుతాయి అని వీరబ్రహ్మంగారు పాడేవారట. ఒలికిన పాలకోసం యేడవరాదు. గతజాల సేతుబంధన మెందుకు అని వీపుమీదరాస్తున్నది,

యెలా? నాబిడ్డలు నాకు మరుపురారు దగుల్బాజీ ప్రేమికుడు లాక్కున్నాడు. అసలు రంగుచూపాడు. డబ్బుపారేస్తూవుంటే సదిలేసతు కెదో పూర్తిచేసి డబు సంపాయించి తనచేతులో పోస్తూ నమ్మకంగావుంటానని ప్లానువేశాడట. అనవసరంగా పిల్లల్ని కన్నానుట యెవరుకనమని యేడిచారు అనిగేలిచేశాడు మరి స్లట్‌చేస్తే కలగరా అన్నా డాక్టరుసహాయంపొంది సంపాదనే ముఖ్యమని అనుకుంటావనుకున్నాను మొత్తం బఙ్గవు నానెత్తికెక్కించి గుదిబండలాగా అయినావే దయా ధర్మం చూపివుండనిస్తే వుండలేవా? మాఅమ్మను మెప్పించలేవా? తిండి పడేస్తున్నదే. యెంత అహం నీకూ అంతగొప్పపూటక పుట్టావా? నీ అందంనువ్వా నీకు దాసుడినౌతాననుకున్నావా? కల్ల, నువే దాసివి ఉండలేకపోతేపో పోయి బైరాగుల్లోకలు. పిల్లల్ని యివ్వము, అని తరిమేశాడు దొంగప్రేమికుడు. అని వెక్కిళ్లు పెట్టింది.

ఊరుకో పూరుకో అందరికి వినబడి మేయాంటారు కళ్లు పాడాత దైవంలేడా? వాడికేబుద్ధిచెప్తాడు. అని ఓదారుస్తున్నది

పొమ్మనలేక పొగపెట్టినట్టు ఇంటికి వచ్చినవారికి దాసిగా అందించాడు పారిపోయివచ్చేవా.

పూరుకో ఊోలువచ్చి మద్దెలతో మొరపెట్టుకున్నదట నా కథ వినలేకకేమో మరోసారి చెప్తాలే పూరుకో.

లీడరు అనుకున్నాడు వీరిదుఃఖానికి పరిష్కారం చూడాలి మమకారం యేర్పడుతున్నాది పునరావాస కేంద్రా లున్నాయి ట్రై చేయాలి.

నిర్మానుష్యమైన ప్రదేశంలో పెద్దమర్రిచెట్టుకింద బైరాగు లంతా కూచున వున్నారు.

లీడరు ఒకరాతి తిన్నె మీదవున్నాడు.

నేను చెప్పేది ఆలకించండి బైరాగులు మేల్ అండ్ ఫీమేల్ బరాబర్ అయినారు కాలానికి మహిమవున్నది ప్రస్తుతం లక్ష్మణరేఖ దాటకుండా మర్యాదగా వున్నాంగానీ కాలమహిమ వల్ల కుటుంబీకులమఃయ్యే ప్రమాదమున్నది అప్పుడే మన ముఠాలో ఒకరు కనబడపోతే, మిస్సింగ్ బైరాగికోసం తక్కినవాళ్లు వెతుకుతున్నారు.

లీడరు హాస్యధోరణికి బైరాగులు నవ్వారు.

"నిజమే గురూః" అన్నారు.

అందుకని నేను పరిష్కారం కనిబెట్టాను నాచిట్కా థెరపీ, వనరు థెరపీ, మాసేజ్ పీరధి బాగావ్యాప్తిలోకి వస్తున్నాయి పునరావాసం కల్పించే అధికారులు నాక్లాయంట్సులో వున్నారు. ఒకసారి వైరాగ్యంకలిగితే అలాగేవుండిపోక్కర్లేదు. సోషల్ వర్క్‌చేయటానికి బైరాగి మేకప్ అనవసరం. నేనుమిమ్మల్ని స్టడీచేశాను చాలావరకు డిటాచ్‌మెంట్ వచ్చేసింది మిమ్మల్ని నేను వన్లలో యిరికిస్తాను హాస్టల్సులో వుండచ్చు జాబ్ యిచ్చే వారు యెలాట్ చేసే రూమ్‌లోగానీ అపార్ట్‌మెంట్‌లోగానీ వుండచ్చు, లేదాకలిసి ఒకచిన్నయింట్లోవుండచ్చు పలురకాల వనులువచ్చు మీకు. ప్రపంచం తీరు తెన్నులు చూశారుగా ప్రలోభానికి సరికారు. మరిమనసు వికలమైతే నాదగ్గరకి వచ్చేయచ్చు మనకొకమఠం కట్టించి యిస్తామన్నారు నేనే వద్దన్నాను మిమ్మల్ని చూడటానికి వస్తూవుంటాను.

యెన్ని నేర్చినా యింకా నేర్వాసినదివుంటుంది కంటకే నైన కంటకమ్ పుటేధీఫ్టు కొచేధీఫ్ అనే సామెతలున్నాయి మోసాని మోసంద్వారా యెదుర్కోవాలి దురుద్దేశంలేకండా నవ్వుతూ వంచించి తప్పించుకోవాలి ప్రతీకారవాంఛ వుండగూడదు సత్యవధం కాపాడు తుంది ధర్మమురక్షిస్తుంది దయాగుణంవల్ల మిత్రులేర్పడతారు జీసస్ దయను వ్యాపింపచేసే యుగకర్త అయినాడు కృష్ణపరమాత్మ మోసాన్ని మోసంచేతే జయించి ధరరక్షచేశాడు ఆయనకు స్వార్థంలేదు. రాముడూ అంతే చెట్టుచాటునవుండి వాలిని నేలకూల్చాడు. ధర్మరక్ష చేయాల్సి వస్తేరాముడు అధర్మంగా ప్రవర్తించి అయినాసరే వెరవక గెలిచాడు అని తులసీదాస్ రామచరిత మానస లో తెలియజెప్పాడు.

ప్రపంచం చూసి ఆనందించాలి భగవంతుని లీలలు బాగుంటాయి. అధర్మం ఓడటంచూస్తారు. నేరస్థునికి శిక్ష పడటం చూస్తారు. ఇంకా చాలావయస్సున్నది మీకు ఆరోగ్యం గావున్నారు. అంగవైకల్యం లేదు డిజేబుల్డ్ వర్కర్ప్గా వస్తు న్నారు బిజినెస్ చేసుకుంటున్నారు. మీవుద్దేశం చెప్పేయచ్చు అన్నాడు.

తప్పకుండా మమ్మల్ని జాబ్స్లో యిరికించండి గురూ ఇదేం జాబ్ అనము డ్యూటీలాగా చేసి చూపుతాము తప్పట డుగులేస్తే రక్షించటానికి ఆదుకోటానికి మీరున్నారు. మిమ్మల్ని నమ్ముకునే చేరామిక్కడ మేముసిద్ధం అనిలేచి నిలబడి. ముక్త కంఠంతో అన్నారు బైరాగులు,

-)(-)(-